## స్థానికేతరులను నమ్మి మోసపోవద్దు

**జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ**



బుర్గుల్‌లో ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ శోభ, మాజీ చైర్మన్ రాజు

నిజాంసాగర్, నవంబర్25: జుక్కల్ నియోజకవర్గ ప్రజలు స్థానికేతరులను నమ్మి మోస పోవద్దని జడ్పీ చైర్‌పర్సన్ దఫేదార్ శోభ, జడ్పీ మాజీ చైర్మన్ రాజు అన్నారు. మండలంలోని బుర్గుల్ గ్రామంలో శనివారం ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్తులు బ్యాండు మేళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు ఇంటింటికీ తిరుగుతూ నమూనా బ్యాలెట్ పేపర్‌తో అవగాహన కల్పించారు. సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలు, మరోమారు అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి హన్మంత్‌షిండేను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తారని అన్నారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వాజిద్‌అలీ, నాయకులు కాశయ్య, మహేందర్, ఇఫ్తేకార్, రామాగౌడ్, సవేరాబేగం, అఫ్జల్, జీవన్, మనీష్‌రెడ్డి, రాజు, బాబాగౌడ్, సాయాగౌడ్, రాములు, చందర్, విఠల్, ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

## తండాలను జీపీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

- అధికారంలోకి వస్తే మరిన్ని పథకాల అమలు
- జుక్కల్ ఎమ్మెల్యే షిండే
- పిట్లం, నిజాంసాగర్ మండలాల్లో ఎన్నికల ప్రచారం



జక్కాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షిండే



పోతిరెడ్డిపాడు తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హన్మంత్ షిండే

పిట్లం/నిజాంసాగర్, నవంబర్ 25: తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని జుక్కల్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే అన్నారు. ఆయన శనివారం పిట్లం మండలంలోని జగదాంబతండా గ్రామపంచాయతీ పరిధిలోని స్కూల్‌తండా, గుడితండా, టిక్యానాయక్ తండాలు, నిజాంసాగర్ మండలంలోని జక్కాపూర్, మల్లూర్‌తండా, లింగంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలుకగా.. మహిళలు విజయ తిలకం దిద్దారు. అనంతరం ఎమ్మెల్యే షిండే మాట్లాడుతూ.. గత పాలకులు గిరిజనుల సమస్యలను ఏనాడూ పట్టించుకోలేదని, కేసీఆర్ అధికారంలోకి రాగానే గిరిజనులకు 6 నుంచి 10 శాతం రిజర్వేషన్ కల్పించారని గుర్తుచేశారు. గిరిజనుల కోసం హైదరాబాద్‌లో బంజారా భవన నిర్మాణం చేపట్టడంతోపాటు ప్రతి మండలకేంద్రంలో బంజారా భవన్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారన్నారు. ఏండ్లుగా ఉన్న పోడు భూముల సమస్యను సీఎం కేసీఆర్ పరిష్కరించారని తెలిపారు. పోడు పట్టాలను అందజేయడంతో గిరిజనులందరూ సంతోషంగా ఉన్నారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో 18 గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారని తెలిపారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల అనంతరం కేసీఆర్ అధికారంలోకి రాగానే.. నిరుపేదలకు సన్నబియ్యం, వంట గ్యాస్ సిలిండర్‌ను 400లకు అందజేస్తారన్నారు. సేవాలాల్ జయంతిని ప్రతి సంవత్సరం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు గుర్తుచేశారు. కారు గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వాసరి రమేశ్, నాయకులు కృష్ణారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శపథంరెడ్డి, విజయ్, అన్నారం వెంకట్‌రాంరెడ్డి, రజినీకాంత్‌రెడ్డి, నర్సాగౌడ్, జగదీశ్, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, కుమ్మరి రాములు, బాల్‌రెడ్డి, బాబూసింగ్, బద్యానాయక్, సేవాలాల్ మహరాజ్ పీఠాధిపతి శివ్‌మహరాజ్‌తో పాటు బాబూసింగ్, నందూనాయక్, రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంసాగర్ మండలంలో నిర్వహించిన ప్రచారంలో సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి, వైస్ ఎంపీపీ మనోహర్, రమేశ్‌గౌడ్, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి, నారాయణ, బాబూసేట్, విఠల్‌రెడ్డి, బాబర్, అంజయ్య, బలరాం, ప్రవీణ్, శ్రీధర్, శ్రీనివాస్, రాములు, రమేశ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్‌ఎస్‌లోకి చేరికలు



షిండే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిన బీఎస్పీ నాయకులు



మొఘ గ్రామానికి చెందిన మైనార్టీలు

పిట్లం, నవంబర్ 25: మండలకేంద్రానికి చెందిన బీఎస్పీ నాయకుడు ఉపేందర్ ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి హన్మంత్‌షిండే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. బీఎస్పీకి చెందిన 30 మంది యువకులు స్వచ్ఛందంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కృష్ణారెడ్డి, అన్నారం వెంకట్‌రాంరెడ్డి, వాసరి రమేశ్, ప్రతాప్‌రెడ్డి, శఫథంరెడ్డి, కుమ్మరి రాములు, రజినీకాంత్‌రెడ్డి, జొన్న శ్రీనివాస్‌రెడ్డి, జగదీశ్, నర్సాగౌడ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

***మొఘ గ్రామానికి చెందిన మైనార్టీలు..***

డోంగ్లి, నవంబర్ 25: మండలంలోని మొఘ గ్రామానికి చెందిన పలువురు మైనార్టీలు ఎమ్మెల్యే షిండే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాం ముస్లిం మైనార్టీలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు ఎండీ బషీర్, సర్పంచ్ సూర్యకాంత్ పాటిల్, నాయకులు నారాయణ, సాయిలు, గౌసుద్దీన్, షేక్ షాదుల్, ఇమామ్, గౌస్, పాషా, షాదుల్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో దాడి

**మామ, అల్లుడు మృతి**

బిచ్కుంద, నవంబర్ 25: కుటుంబ కలహాలతో గొడవ పడగా.. ఇద్దరు మృతిచెందిన ఘటన మండలంలోని గుండెనెమ్లి గ్రామంలో చోటుచేసుకున్నది. బిచ్కుంద ఎస్సై మురళి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గుండెనెమ్లి గ్రామానికి చెందిన అరుణను శాంతాపూర్ గ్రామానికి చెందిన సంతోష్‌కు ఇచ్చి వివాహం చేశారు. కొంత కాలంగా అరుణ తల్లిగారి ఇంటి వద్దనే ఉంటున్నది. అరుణ భర్త సంతోష్ శుక్రవారం గుండెనెమ్లికి వచ్చి అరుణను తనతో పంపాలని మామ రాంబోయి(67)తో వాగ్వాదానికి దిగడంతో ఇద్దరు ఘర్షణ పడ్డారు. సంతోష్ తనతో తెచ్చుకున్న కర్రతో మామ తలపై కొట్టాడు. దీంతో అతడు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతిచెందాడు. గమనించిన రాంబోయి కుమారుడు సాయిలు, మనుమడు వేణు కలిసి సంతోష్(38)పై కర్రలు, రాళ్లతో దాడిచేశారు. దీంతో అతడు కూడా మరణించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మురళి తెలిపారు.

## అభివృద్ధికి ఆకర్షితులై..

పెద్దకొడప్‌గల్, నవంబర్ 25: బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నాయకులు గులాబీ పార్టీలో చేరుతున్నారని ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి అన్నారు. పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీపీ సమక్షంలో శనివారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీపీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షిండేను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని వారికి సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు తిర్మల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు రాములు, నాయకులు మహ్మద్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న కాంగ్రెస్ నాయకులు

## బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

డోంగ్లి, నవంబర్ 25: బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని బీఆర్‌ఎస్ డోంగ్లి మండల అధ్యక్షుడు శశాంక్ పటేల్ అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటికీ తిరుగుతూ నమూనా ఈవీఎంతో ఓటర్లకు అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటేసి హన్మంత్‌షిండేను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఆనంద్ పాటిల్, నాయకులు దిగంబర్‌రావు జాదవ్, జ్ఞానేశ్వర్ జాదవ్, నీలకంఠ్ గోజేగావ్, ఓంకార్ వార్కండే, పాషా తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును**

★నిజామాబాద్ కంఠేశ్వర్ రోడ్ ధనలక్ష్మి బ్యాంక్ బిల్డింగ్ 1st ఫ్లోర్‌లో 2000 Sft. 2nd ఫ్లోర్‌లో 1000 Sft. కమర్షియల్ కొరకు అద్దెకు ఇవ్వబడును. సెల్: 98483 45050
NTZ-318488

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
" పేరు మార్పిడి " ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్ : 91827 77590

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.